# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

## పత్రిక ప్రకటన

ది.27.02.2017 సాయంత్రం విజయవాడ సిటీలోని వివిధ కళాశాలలు శ్రీ చైతన్య, నారాయణ జూనియర్ కాలేజి, కే.బి.ఎన్. కాలేజి, నలంద కాలేజి, శారద కాలేజి మరియు ఇతర కళాశాలల దగ్గర ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ వారి ఆధ్వర్యములో ట్రాఫిక్ పోలీసులు వాహనములు నడుపుతున్న విద్యార్థులు మరియు యువకులపై తనికీలు నిర్వహించినారు. ఈ తనిఖిలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనములు నడుపుతూ మరియు త్రిప్పుల్ రైడింగ్ చేస్తున్న 30 విద్యార్థులు మరియు యువకులను పట్టుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను సమక్షములో కే.ఎస్. వ్యాస్ ట్రాఫిక్ కాంప్లెక్స్ నందు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది.

ఈ సందర్బముగా శ్రీ మురళి రామకృష్ణ, ట్రాఫిక్ ఇనస్పెక్టర్, 2 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మరియు శ్రీ వై.బి. రాజాజీ, ఇనస్పెక్టర్, 3 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వారు కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్ వారి ఆదేశములను అనుసరించి ప్రమాద నివారణ దిశగా విజయవాడ సిటీలో విద్యార్థులు మరియు యువకులపై తనిఖీలు ఈ నెల 21వ తేది నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు తనిఖీలలో పట్టుకున్న 30 మందికి వారి తల్లిదండ్రుల సమక్షములో కౌన్సిలింగ్ నిర్వహించారు. విజయవాడ సిటీలో సగటున రోడ్ ప్రమాదములలో ఒకరు మృతిచెందుతున్నారని, వీరిలో టూవీలర్ రైడర్లు ఎక్కువుగా చనిపోతున్నారని తెలిపారు. మోటార్ వాహనముల చట్టం 1988 ప్రకారం సెక్షన్ 181 ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ వాహనము నడిపితే 500 రూపాయలు జరిమానా లేదా 03 నెలల జైలు శిక్ష విధించటం జరుగుతుందని, మైనర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనము ఇస్తే సెక్షన్ 180 క్రింద వాహనం యజమానికి 1000 రూపాయల జరిమానా లేదా 03 నెలల జైలు శిక్ష విధించటం జరుగుతుందని చెప్పారు. తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనం నడపటం నేరం మరియు ప్రమాదమని తల్లితండ్రులకు సూచించారు. లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు విడిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారి సమక్షములో డ్రైవింగ్ చేయకుంటే నేరమన్నారు. లైసెన్స్ సంబందిత ఆర్.టి.ఎ. అధికారుల జరిచేస్తారని, లైసెన్స్ పొందుటకు 18 సంవత్సరములు వయస్సు నిండి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ తెలుసి ఉండాలన్నారు. వరుసగా రూల్స్ అతిక్రమిస్తున్న వారిపై ఆధర్ నెంబర్ మరియు ట్రాఫిక్ డేటా ఆధారముగా కటిన చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతి వాహనదారుడు తప్పకుండ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సురెన్స్ కలిగి ఉండి, విదిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. త్రిప్పుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చెయ్యరాదని, విదిగ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

విజయవాడ సిటీలో ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిమ్బాబడతాయని తెలిపారు, వాహన తానికి సమయములో, పోలీసులు వాహనములు ఆపినప్పుడు వాహనములు ఆపకుండా ఓవర్ స్పీడ్ గ డ్రైవ్ చేసి తప్పించుకొనే ప్రయత్నములో ప్రమాదములో గురవుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్క వారి ప్రాణాలకు హాని జరుగుతుందని, పోలీసులు వాహన తనిఖి సమయములో ప్రజలు సహకరించాలని కోరినారు

@@@